# బీనాదేవి

## "ఈ చోద్యం విన్నారా? పాకిస్తాన్లో వేదాల్లేవుట!"

"సిట్టెమ్మ సిన్నకూతుర్ని సూసినారా గురూ? ఎంతైపోనాదో? ఖాపుమీద యిత్రీ పెట్టెయ్యొచ్చు"

"ఇట్స్ ప్లెజర్ మీటింగ్యూ".

"క్రాస్త చంటాణ్ణి అందుకో తల్లీ"

"పొట్టివాడైనా గట్టివాడు మన లాల్ బహదూరు"

ఈ థర్డ్ క్లాస్ గొడవేమీ ఫస్ట్ క్లాస్ వగ్గర నిలబడ్డ ఎ. ఎస్. పి. రాజేశ్వర్రావుకి వినిపించలేదు. అతనసలు ఫస్టు క్లాసు గొడవగాని, థర్డ్ క్లాస్ గొడవగాని వినిపించుకునే స్థితిలో లేడు. తనే ఫస్టు క్లాసుకి మించిన ఒక పెద్ద ఎయిర్ కండిషన్డ్ గొడవలో పడిపోయేడు.

ఎయిర్ కండిషన్లో వున్నట్టే వళ్ళంతా చల్లబడిపోతూంది. మూడు గంటల ఎండ పన్నెండు గంటలవాన్లా పేలిపోతున్నా, తల్లో మాత్రం బ్లేస్ట్ ఫర్నేస్ వున్నట్టుంది. అతనావూర్లో వున్న నాల్నెల్ల లోనూ, మూణ్ణెల్ల యిరవైతొంది రోజులు డాక్టర్ రాధచుట్టూ పెంచిన ప్రేమలతను ఆమెకు చూపకుండానే, దానిగురించి ఆమెకు చెప్పకుండానే వెళ్ళిపోతున్నాడు. అలా వెళ్ళిపోవలసి వచ్చింది. 'ఈ మూణ్ణెల్ల ఇరవైతొంది రోజుల్లోనూ ఎవరూ యింకెవర్నీ ఒక జీవిత కాలంలో ప్రేమించలేనంత ప్రేమించేను రాధా' అని ఆమెతో చెప్పాలని, యింకేమేమో చెయ్యాలనీ అతనికిఎంతగానోవుంది. కాని చుట్టూ ఎంతోమంది యూనిఫారాల్లో వున్న సబార్డినేట్సున్నారు. ప్రపంచమంతా తోలుజోళ్ళతోనూ, తోలు పటకాలతోనూ, సబార్డినేట్సు తోలు మొహాల్తోనూ చేసినట్టుండి తోలు కంపు కొడ్తోంది.

రాజేశ్వర్రావు ఆ వూరొచ్చి సరిగ్గా నాల్నెల్లైంది. వచ్చిన మర్నాడే పెళ్ళికాని డాక్టర్రాధని చూసేడు. మర్నాటివరకూ ఆగకుండా చూసినప్పుడు 'ఈమెను పెళ్ళాడేవాడు ధన్యుడు' అన్న నిశ్చయానికి వచ్చేడు. మర్నాడుమాత్రం ఆ ధన్యత తనకే ఎందుకు దక్కకూడదని తర్కించుకున్నాడు. నెల తిరక్కుండా తనకే దక్కాలని నిశ్చయించుకున్నాడు. రెణ్ణెల్లకే తన రైవల్ సూటర్ డాక్టర్రాజు మీద ప్రొహిబిషను కేసు పెడదామా, పేకాట కేసు పెడదామా అని ఆలోచించేడు. అతని ఆలోచన తేలేలోగానే డాక్టర్రాజు ట్రాన్స్ఫరై వెళ్ళిపోయేడు. అప్పుడుగవర్నమెంటుదోగులకు ట్రాన్స్ఫరుండడం మంచిదనుకున్న రాజేశ్వర్రావు తనకి ట్రాన్స్ఫర్ రాగానే తన అభిప్రాయం మార్చుకున్నాడు.

రాజేశ్వర్రావుకి తన డిపార్టుమెంటు ఓవర్హాల్ చెయ్యాలనీ, చెయ్యవలసిన అవసరం ఎంతేనా వుందని ఎప్పుడూ అనిపిస్తుంది.

# సిక్స్త్ సెన్స్

శక్తివంచన లేకుండా ప్రయత్నిస్తాడు కూడా. 'ఫర్వాలేదు. కష్టపడి పనిచేస్తే ముందుకొస్తాడు' అన్నాడు తననైనా పొగుడుకోలేని ఎస్పీ రాజేశ్వర్రావు గురించి.

ఈ వూరొచ్చిన కొద్దిరోజులకే మంచిపేరు అలవాటు ప్రకారం తెచ్చుకున్నాడు రాజేశ్వర్రావు. అతనొచ్చేక సైకిల్ చోరీలు తగ్గిపోయేయి. వ్యభిచారం గూఢంగానే సాగేది. అతను 'రౌడీల్లో రౌడీ, తగు మనుషుల్లో తగుమనిషి' అని హర్షించేరు ప్రజ. అతని సబార్డినేట్సుకి మాత్రం ఆతన్లో తగు మనిషి చిహ్నాలు తక్కువగానే కనిపించేయి.

"మన డిపార్టుమెంటుకి పరువూ మర్యాదా లేకుండా పోయేయి. దానిక్కారణం సహంచరిత్రా, సహం మనమూను.

ఏ రాష్ట్రంలో ఎవరికి ఏ భాష వద్దన్నా, ఏ టౌన్లో ఎవరికి బియ్యం తక్కువైనా, ఏ పల్లెలో కిరసనాయిలు సమంగా కాలక పోయినా ముందు తన్నులు తినేది మనం. దీనిక్కారణం పూర్వం



మనవాళ్ళు తెల్లయముళ్ళ భటుల్లా ప్రవర్తించడమే.

ఇకపోతే మనం ప్రస్తుతం చేసే పన్లుకూడా ఏమంత బావుండ లేదు. మన్లోనే కొంతమంది—ఎక్కువమంది కాకపోవచ్చు-పాకెట్లు కొట్టేవాళ్ళకి పెర్మిట్లిస్తున్నారు. సారా వండేవాళ్ళకీ, అమ్మేవాళ్ళకీ లైసెన్సులిస్తున్నారు—ఈ చీడపురుగులు నశించాలి.

మన డిపార్టుమెంటుకి సరైన కీర్తి రావాలంటే సారా అమ్మించడం, దొంగతనాలు చేయించడం మానేసినంత మాత్రాన సరిపోదు. నేరాలుజరిగేక ముద్దాయిలను పట్టుకున్నంత మాత్రాన చాలదు.

అసలు నేరాలే జరక్కుండా చూడాలి. దీనికి దొంగని చూడగానే గుర్తించే శక్తి మనకుండాలి. మనక్కావలసింది—ఒక విధమైన సిక్స్త్ సెన్స్. నాకు తెలుగు సరిగ్గా రాదు. దాన్ని మీరు ఆరో ఇంద్రియమే అంటారో, ఆరో జ్ఞానమే అంటారో అనండి.

కాని ఆ సెన్స్ మనందరికి వుండాలి. దాన్ని మనమంతా కల్టివేట్ చెయ్యాలి" అని రాజేశ్వరరావెప్పుడూ ఉత్సాహంగానే అంటూ వుంటాడు తన సబార్డినేట్సుతో.

తన సన్నిహిత స్నేహితుల్లో మాత్రం ప్రైవేటుగా 'వెల్లూర్లోనూ, అనంతపూర్లోనూ తయారయే ఈ నాటుసరుక్కి ఎక్కణ్ణించి వస్తుంది సెన్సు? మౌంట్ అబూలో తర్ఫీదయ్యే మాకు-అంటే ఐ.పి.ఎస్. వాళ్ళకి మాత్రం సద్దన్నా వస్తుంది' అంటాడు.

ఈ వూర్లో తన సబార్డినేట్సులో ఒకరిద్దరికే సెన్సు వున్నట్టు అనిపించిందతనికి. వాళ్ళకేక ఆ సెన్స్ కల్టివేట్ చేయించేలోగానే తనకు ట్రాన్స్‌ఫర్ ఆర్డరొచ్చింది.

సరిగ్గా మూడ్రోజులకిందట 'విజయవాడలో ఎవరో ఎవర్నో తగంబెడ్తేస్తున్నారు. అక్కడికి వెళ్ళి ఏం చెయ్యాలో చెయ్, నిన్ను అక్కడికి ట్రాన్స్‌ఫర్ చేస్తున్నాం' అంది ప్రభుత్వం అతనితో. 'సైరింజన్లే యిస్తు అర్థమౌతారా? అశోక సామ్రాట్టునైతే కొత్తిక్కు కట్టించమంటారా? నేనేం చేస్తాను' అని విసుక్కున్నా వెళ్ళక తప్పలేదతనికి.

ఈ మూడ్రోజుల్లోనూ తన ప్రేమ వ్యక్తం చేయడానికి రాజేశ్వరరావుకి రెండు ఆటంకాలొచ్చేయి. రోజుకు మూడు పార్టీల చొప్పున ఈ మూడ్రోజుల పార్టీలు యిచ్చిన స్నేహితులు మొదటి ఆటంకం. రాత్రి తప్ప పగలు ప్రసవించమనే రాధ పేషెంట్లు రెండో ఆటంకం.


వెన్నెల్లాంటి మల్లెపూలు,మల్లెపూల్లాంటి వెన్నెలా లేకపోయినా, ఎస్పీ హెక్నాం కోపంలా మండిపోయే ఎండలో ఎలా వ్యక్తపరచడం తన ప్రేమ అని అంతవరకూ అనుకుంటూన్న అతను 'ఎండైనా వానైనా ఇవ్వాళ చెప్పేద్దును ఒక్కక్షణం ఏకాంతం వుంటే' అని అనుకుంటూ వుండే రైలు కదలడం, గంట కొట్టడం, గంటలా అంగుమణి 'వెల్ సో లాంగ్' అంటూ జెండా వూపినట్టు రాధ చెయ్యూపడం, ఊపారు గ్రాషడం, 12 జతల పోలీసు జోళ్ళ చప్పుళ్ళతో పోలీసు సలావులు, రాజేశ్వరరావు ఒక్కసారి రైల్లోకి దూకడం ఒక్కక్షణంలో జరిగిపోయేయి.

'ఒక్కక్షణం ఏకాంతం, ఒక్క ఏకాంత క్షణం' అనుకుంటూ రైల్లో ప్రవేశించిన అతనికి 'ఈ రోజుల్లో ఫస్టు క్లాసులో కూడా ఏకాంతం లేదనిపించింది.

పేషెంటులా వాలిపోయిన ఒక తెల్లని ఏభై అయిదు సంవత్సరాల వాజాకైన ముసలాయన శాలువా కప్పుకుని ఒక బెర్తుమీద పడుకున్నాడు. ఆడవాళ్ళకుండవలసిన సన్నని ఎత్తయిన ముక్కూ, కాపించే మెరిసే కళ్ళు, సిగరెట్లు కాల్చినా నల్లపడని సొంపైన పెదాలతో 'కాలంలో వున్నప్పుడు చాలాకొంపలకి నిప్పెట్టి' వుంటాడనిపిస్తు వున్నాడు. అతని జుత్తులాగే, తెల్లబడ్డ రోజున్నర పెరిగిన తెల్లగడ్డం అతనికి అందమే తెచ్చిందని ఒప్పుకోక తప్పదు. పై బెర్తుమీద అతని జీవ సూట్‌కేసూ, హోల్డాలూ వగైరా సామాను లున్నాయి. అతను ఫారిన్ మాగజైను చదువుకుంటున్నాడు.

రెండోబెర్తుమీద డైనోసహా టెర్లిన్ సూట్లో వున్న 30ఏళ్ళ నల్లటివాడు పక్కనున్న ఎయిర్ బేగ్‌లోంచి అస్తమానూ రుమాలు తీసి మొహం తుడుచుకుంటూ, నాలికతో పెదాలు తడుపుకుంటూ, లేని సున్నితం తెచ్చిపెట్టుకుంటూ కూర్చున్నాడు, చేతిలోవున్న తెలుగు పత్రిక చదవకుండా. మనిషిచూస్తే టెర్లిన్‌చొక్కా తొడుక్కున్న పులిలా వున్నాడు. జీవితంలో పనంటే ఏవిటో ఎరగని వాడని అతన్ని చూడగానే అనిపిస్తుంది. రాజేశ్వరరావుకతన్ని చూడగానే అలానే అన్పించి అసహ్యం వచ్చిందతనిమీద. మేనకని చూసిన విశ్వామిత్రుడిలా ముసలాయన్ని చూడగానే రాజేశ్వరరావుకభిమానం ముంచుకొచ్చింది. ఎంత చెప్పినా ఫారిన్ కల్చరుంది అతనికి. "ఫారిన్ వెళ్ళేవుంటా" డనుకున్నాడు రాజేశ్వరరావు.


రాజేశ్వరరావుని చూడగానే ముసలాయన వేలకి విలువైన నవ్వు పారేశాడు. ఉరి వేసేముందు జడ్జిగారి నవ్వులా లేదానవ్వు. కన్నతల్లి చూపులా చల్లగానూ, వెన్నెలచాటు ప్రియురాలి పలకరింపులా వెచ్చగ్గానూ వుంది. (మేనకకూడా విశ్వామిత్రుడిమీద ఇలాంటిదే వదిలుంటాలి). ముసలాయనే స్టేట్ ఎక్స్‌ప్రెస్ సిగరెట్టు ఆఫర్ చేస్తూ రాజేశ్వరరావుతో మాటలు కలిపేడు. తనని తానే పరిచయం చేసుకున్నాడు. ఢిల్లీలో ఏదో పెద్ద మందుల కంపెనీకి అసిస్టెంట్ మేనేజరుట. నాల్నెల్లైకిడ్నీ ట్రబుల్‌తో బాధపడుతున్నాట్ట. ఏరో మూణ్నెల్లకికాని ఆపరేషను చెయ్యమన్నారుట. ఆపరేషను చేయించుకునేలోగానే "మనవాళ్ళ" నందర్నీ చూద్దామని ఈ ప్రాంతాలు వచ్చేట్ట. ఉదయం విశాఖపట్నంలో ఈ పాసింజర్లో (ఈ ముష్టిరైల్లో) బైల్దేరి కాకినాడ వెళ్దామనుకున్నాట్ట. కాని తోవలో తనబాధ లావైందిట. అంచేత నేరుగా విజయవాడ వెళ్ళిపోతున్నాట్ట. అక్కడ పెద్దడాక్టరు కిష్టయ్య - స్నేహితుడూ, క్లాస్‌మేటూనట. ప్రాక్టీసు చెయ్యకపోయినా తనూ డాక్టరేనట. అంచేత తనజబ్బు ఎంత ప్రమాదమైందో తనకి



సిక్స్తసెన్స్

'సిక్స్త్ సెన్స్' — దాన్ని 6వ జ్ఞానేంద్రియమే అంటారో, అతీంద్రియ శక్తి అంటారో మీ యిష్టం—కొందరికి వుంటుంది. అని ఆ కొందరు గాఢంగా విశ్వసిస్తారు.ఎటొచ్చీ, అది సాధారణంగా తప్పులో కాలేస్తూ వుంటుంది. శీసాదేవి గారు సరదాగా, అవలీలగా ఈ సత్యాన్ని కథించారు.

-సంపాదకులు, ఏప్రిల్ 66



తెలుసుట. "ఏ(వి(టో చిన్నప్పుడు నేనూ కమ్యూనిస్టునే. ఐనా జీవితంలో చాలాభాగం చూసేక మనచేత ్రో ఏ(వీ( లేదనిపిస్తుంది, రేపొచ్చేది మనకు తెలియదు. కాస్తో క స్తో హోదావుంది. రెండు కార్లున్నాయ్. కావలసినంత డబ్బుంది. క్ష్మిదేవిలాంటి ఇల్లాలుంది, అందొచ్చిన పిల్లలున్నారు. ఏన్నుంటే ఏ ్లాభం? దిక్కులేనిచావు విజయవాడలో చావమని నాకు రాసేడేమె ! ఇది చూసేకైనా భగవంతుణ్ణి మనం నమ్మక తప్పదు. వాడి ఆజ్ఞేదీ మనం కాదన్లేం" అని ముగించేడు ముసలాయన.

ముసలాయన వేదాంతం ముస ్యన్నాగే సింపుల్‌గానూ, కన్విన్సింగ్‌గానూ కన్పించింది రాజేశ్వ ావుకి. అతని పరిస్థితికి చాలా బాధబడ్డాడుకూడా రాజేశ్వర్రావు.

ఆ తర్వాత ముసలాయన చాలా ్షయాల గురించి చాలా చక్కగా మాట్లాడేడు. సాధన, సావిత్రీ ్లో ఎవరు గొప్ప? కాపు రాజు నాడార్కి' కైజర్కి వున్న పోలిక ేవి(టి? వచ్చే ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్‌లో పవర్లోకి రావడానికి మ్యూనిస్టులకున్న ఛాన్సెస్ ఏ(వి(టి? వాళ్ళు పరిపాలనకువస్తే ఆ గండం తప్పించుకుందికి ప్రజలకున్న ఛాన్సెస్ ఏమిటి? అన్నీ ాను అలసిపోయినట్లు తెలినివ్వకుండా నెమ్మదిగా వివరించేడు ముస ాయన. కాని అతను వినిపించనివ్వని మూలుగు రాజేశ్వర్రావుకి విః ుస్తూనేవుంది. అర్థరాజ్యం, కన్నకూతుర్నీ యివ్వడానికి రాజేశ్వర్ర ు పాతకాలం రాజుకాడు. కాని ముసలాయనకి చేతనైన సాయం ేయాలన్పించింది రాజేశ్వర్రావుకి. అతన్ని లేవనీకుండా అతనికి ాస్కులో కాఫీ కప్పులో పోసిచ్చేడు. అతనికి తగిలేట్టు ఫాన్ ఫిక్ ేసేడు. అతని సిగరెట్టుకి అగ్గిపుల్ల కొట్టేడు.

ఏదో స్టేషన్లో పెర్లిన్‌పులి దిగిపో ాడు. అతను అంతవరకూ ఒక్కమాటైనా మాటాళ్ళేదు. అతను దిగిపోగానే అతనిగురించి రాజేశ్వర్రావు "అతనేం చేస్తున్నాడంటా ?" అనడిగేడు ముసలాయన్ని. "ఏపనీ ఉన్నవాళ్ళా లేడు."

"ఐతే లేడీడాక్టరు మొగుడై వుం ాలి."

"లేపోతే నోట్లు అచ్చుకొట్టేవాడైనా ఐవుండాలి" అని శృతి కలిపేడు ముసలాయన.

తర్వాత కొంతసేపటికి ముసలాయన బాత్‌రూములోకి వెళ్ళేడు. ఓ నిమిషమయ్యాక బాత్‌రూము తలుపు ఓరగా తెరచి తల బైటికిపెట్టి "దయచేసి ఆ బేగ్ కాస్త యిలాయిస్తారా!" అన్నాడు.

ఆ క్షణంలో అతన్ని ఎత్తుకు పరిగెత్తమన్నా పరిగెడ్తాడు రాజేశ్వర్రావు. ఆ కొద్దిసేపట్లోనే ముసలాయన మొహం బాధతో వంకర్లు పోయింది. బలవంతాన ఎవరో గొంతు పిసికేస్తున్నట్టు గుడ్లు బాగా పైకివచ్చేసేయి. ఒంట్లోవున్న రక్తమంతా మొహంలోకి దిగిపోయినట్టు, నల్లగావుందా అని అనుమానం వచ్చేట్టు ఎర్రబడిపోయిందతని మొహం. పులినోటపడ్డ పసిపిల్ల పిలుపులా దీనాతి దీనంగా వుందతనిమాట.

రాజేశ్వర్రావు చప్పున బేగ్ అందించేడు. అందుకుని ముసలాయన మళ్ళీ తలుపు వేసేసుకున్నాడు. తొలిరాత్రి భార్యరాకకోసం ఎదురుచూసే భర్తలా రాజేశ్వర్రావు ఆత్రంగా బాత్‌రూము డోర్ వేపు చూస్తూ కూర్చున్నాడు.

కొన్ని నిమిషాలయ్యేక తలుపు తెరుచుకుని తల్లిని తగలబెట్టిన వాళ్ళా తడిపంచ భుజాన వేసుకుని ముసలాయన బైటకువచ్చి నీరసంగా గోడకు చేరబడి పోయేడు. అతను మరో పంచ కట్టుకుని వున్నాడు. రాజేశ్వర్రావు సానుభూతితో నడిపించుకు తీసుకొస్తూవుంటే "గుడ్‌గాడ్! రక్తం పడ్తోంది. ఇట్ హేజ్ స్టార్టెడ్ బ్లీడింగ్" అన్నాడు ముసలాయన.

ముసలాయన్ని బెర్తుమీద పడుకోబెట్టి నిండా శాలువకప్పి "ఇంకెంతసేపు? ఇంకో రెండుగంటల్లో చేరిపోతాం. రెస్టుతీసుకోండి" అని సలహాయిచ్చి రెండోబెర్త్‌మీద బైటకుచూస్తూ కూర్చున్నాడు రాజేశ్వర్రావు.

బైటంతా దైవ సృష్టిలా వుంది.

ప్రకృతంతా ఆకుపచ్చ చీరకట్టిన గర్భవతిలా నిండుగావుంది.

ఎన్నో పూదోటలతో సయ్యాటలాడిన చిరుగాలి ప్రియురాలి ముంగురులని ఊపినట్టు పచ్చటి చేలని ఊపుతోంది.

నెత్తిన గంపల్తో వయ్యారంగా, ఉల్లాసంగా కొత్తకోడళ్ళలా నడిచిపోతున్నారు రంగురంగుల చీరలు కట్టిన పల్లెపడుచులు.

తారతమ్యం లేకుండా అందరికీ అన్నిటికీ బంగారుపూతలు పూస్తున్న అస్తమించే సూర్యుడు.


వీటన్నిటికీ అపశ్రుతిలా ముసలాయన బాధతో మూలుగుతున్నాడు.

● ● ●

రైలు విజయవాడ చేరేసరికి రాత్రి తొమ్మిద్దాటింది. ఊరు తగలబడిపోతున్నట్టు తగలబడిపోతోంది ఊరు. ఆకాశమంతా నల్లమబ్బుల్లాంటి పొగల్తోటీ, వాటి నల్లదనం సుస్పష్టంగా కనిపించడానికి కావలసినంత మంటల్తోటీ నిండి వుంది.

భూలోకంలోని పాపం దేవుళ్ళుండే స్వర్గాలను తగలబెట్టేస్తుందా అన్నంత ఎత్తుకి లేస్తున్నాయి మంటలు.

రాక్షసి కన్యలు కురులు ముళ్ళు వేసుకుంటున్నట్టు సుళ్ళు




తిరుగుతున్నాయి పొగలు.

వారుకలో లేని శ్మశానంలా వుంది ప్లాట్‌ఫారం. రైల్లోంచి దిగేవారి హడావిడేగాని, ప్లాట్‌ఫారంమీద మనుషుల్లేరు. రైలుని చూసి పరుగెత్తుకు వచ్చేరు సి.ఐ., టూ టౌన్ ఎస్.ఐ., ముగ్గురు పి.సి.లు.

"క్షమించండి సార్! మెన్ అంతా ఊళ్ళో డ్యూటీలో వున్నారు" అంటూ రాజేశ్వర్రావుని రిసీవ్ చేసుకున్నాడు సి.ఐ. సామాను పి.సి.లు దింపుతూ వుంటే "క్షమించండి" అంటూ జారుకున్నాడు ఎస్.ఐ.

రాజేశ్వర్రావువీ, ముసలాయనవీ సామాన్లు చాలామట్టుకు పి.సి.లు పట్టుకున్నారు. సి.ఐ. కూడా రాజేశ్వర్రావు పెట్టె పట్టుకున్నాడు. ముసలాయన సూట్‌కేసు రాజేశ్వర్రావు ఫర్వాలేదంటూ పట్టుకున్నాడు.

టాక్సీస్టాండు చేరేసరికి ఒకటే టాక్సీ వుంది. "ఇద్దరం ఇందులో ఎక్కేద్దాం" అని ముసలాయన్తో అని, "మీరు డ్యూటీ పాడుచేసుకోకండి. దారి చూపెట్టడానికి మాతో ఒక్క పి.సి. వస్తే చాలు" అని సి.ఐ.తో అని రాజేశ్వర్రావు వెనక సీట్లో ఎక్కేడు. అతనిపక్కన ముసలాయన, ముందు సీట్లో పి.సి. ఎక్కాక బైల్దేరింది.

దార్లో నీరసంతో వణికే కంఠంతో ముసలాయన రాజేశ్వరరావుకి కృతజ్ఞత తెలియజేసేడు. ఆవేశంతో వణికే కంఠంతో కొంపలికి నిప్పుపెట్టే ఏంటీ సోషల్ ఫోర్సెసుని శపించేడు. ఎ.ఎస్పీ. క్వార్టర్సు చేరేక రాజేశ్వర్రావుని దింపి అతన్ని టాక్సీబిల్లు ఇవ్వకుండా అతన్ని మరోసారి థేంక్ చేసి "ఎలా వున్నదీ రేపు కబురుచేస్తా. వీలైతే నేనే వస్తా" అంటూ టాక్సీలో వెళ్ళిపోయేడు ముసలాయన.

• • •

ఊరికి రాజేశ్వర్రావు కొత్త. ఏ పని చేద్దామనుకున్నా వీలు కాకుండా ఊళ్ళో పై అధికారులూ, మినిష్టరూ, దెంపు. వాళ్ళ మర్యాదలు చూసేసరికి పొద్దుపోతోంది. 'ఇహ ఇన్వెస్టిగేషనేం చేస్తాం? నా మొహం!' అని విసుక్కుంటూనే మూడ్రోజులు గడిపేసేడు రాజేశ్వర్రావు.

నాలుగోనాడు ఉదయం మండుతున్న ఇళ్ళు ఆరిపోయినట్టుగా, తుఫాను వెలిసినట్టుగా సంతుష్టినివ్వని ప్రశాంతతతో వుంది ఊరు. ఆ ముందురాత్రి ఇళ్ళేమీ తగులబళ్ళేదు. ఆ ఉదయమే చీటికిమాటికీ ఒళ్ళు మండించుకునే అధికార్లు వగైరాలు వెళ్ళిపోయేరు. వాళ్ళని సాగనంపి ఇంటికొచ్చి బద్ధకంగా పక్కమీద వాలిన రాజేశ్వర్రావుకి చెంపమీద కొరడాతో ఛెళ్ళున కొట్టినట్లయింది, టెలిఫోను మోగగానే.

రిసీవరు ఎత్తితే టూ టౌన్ ఎస్.ఐ. మాట్లాడుతున్నాడు.

"గుడ్‌మార్నింగ్ సార్! (సలాంకొట్టిన జోళ్ళ చప్పుడు) దొంగనోట్ల అచ్చు కేసులో ముద్దాయి దొంగనోట్లతోసహా దొరికిపోయేడు సార్. రిమేండుకు పంపేలోగా మీరు చూస్తానంటే బంగళాకి తీసుకొస్తాను సార్" అన్నాడు ఎస్.ఐ. "సర్లే తీసుకురా" అన్నాడు రాజేశ్వర్రావు. ఖూనీలు చేసినవాణ్ని, నోట్లు అచ్చుకొట్టేవాణ్ని, సినీమాలో వేసినవాణ్ని, ఎలక్షన్లో గెల్చినవాణ్ని చూద్దామనే సామాన్యుని కుతూహలంలో ఏమీ విడ్డూరం లేదు.

'కాని ఎంత విడ్డూరం' అనుకున్నాడు రాజేశ్వర్రావు, బంగళాలోకి సాగి సలాంకొట్టి టూ టౌన్ ఎస్.ఐ. జీప్ సూట్‌కేస్తోసహా ముసలాయన్ని హాజరుపెట్టినప్పుడు.

కేసు వివరాలు తెలుసుకున్నాక "నీ ఆరోగ్యం ఎలా వుంది" అని ముద్దాయి నడిగేడు రాజేశ్వర్రావు.

"వీడికేం తక్కువ సార్! ముసలినక్కలా అలా వున్నా పులిలా నలుగురితో పెనుగులాడేడు సార్, ఛేజ్ పట్టుకున్నప్పుడు" ఎస్.ఐ. జవాబు చెప్పేడు.

♦ ♦ ♦ ♦

"తమరొచ్చిన బండికే కౌంటర్ఫిట్ నోట్ల కేసులో ఒకడు వొస్తున్నాడని భోగట్టా చేరింది సార్. వాడి వర్ణనకూడా ముందుగానే వచ్చింది సార్. కాని మీరేం అనుకోకండి. పొరపాట్లెవరికైనా వస్తాయ్. వీడు మీతోటే వచ్చి మీ చేతే నోట్ల పెట్టె మోయిస్తాడని అనుకోలేదు సార్. తప్పంతా మాదే సార్. ఇంకెప్పుడూ యిలాంటి పొరపాట్లు రాకుండా చూసుకుంటాను" అని ప్రాధేయపూర్వకంగా రాజేశ్వర్రావుకి ఆ సాయంత్రం వివరించాడు సి.ఐ. యిటుపైని రాజేశ్వర్రావు పక్కన మహాత్మాగాంధీలాంటి మనిషి నిలబడ్తే అతగాణ్ణి ఖూనీకోరుగానూ, కాపుసారా చేసేవాడుగాను, చూస్తానని ప్రామిస్ చేస్తున్నట్టు.

అనాటినుంచి మరి సిక్స్త్ సెన్సు గురించి రాజేశ్వర్రావు మాట్లాళ్ళేదు.

చిట్టాడు బళ్ళో చేరినరోజు, ఓ గంట కూచున్న తరువాత భోరున ఏడ్చేసాడు, మేష్టారు పరామర్శించాడు.

"పద్నాలుగేళ్ళొచ్చేదాక ఇలాగే రోజూ ఇక్కడ కూర్చోవాలి కదా అని ఏడుపొచ్చిందండీ" అన్నాడు.

"నీకేం నాయనా-నాకు అరవైఏళ్ళదాక ఇది తప్పదుకదా" అంటూ కళ్ళంబట నీళ్ళు పెట్టుకున్నాడు మాష్టారు.